క్లుప్తంగా

స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఒంగోలు మెట్రో: వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో స్వచ్ఛంద సంస్థల సమావేశాన్ని మంగళవారం ఒంగోలులో నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ మహీధర్‌రెడ్డి, వేదిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ సిద్దాంబి పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి భాస్కర్

చీమకుర్తి రూరల్: ప్రతి రైతు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి పచ్చిరొట్ట పైర్లు, జీవ ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి డీవీ భాస్కర్ సూచించారు. మంగళవారం కేవీ పాలెం, గోనుగుంట గ్రామాలలో రైతులకు యూరియా వాడకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. వ్యవసామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

సరైన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలి



ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో కిషోర్‌బాబు

కొత్తపట్నం: భూసార పరీక్షల అనుగుణంగా సరైన మోతాదులో ఎరువులు వాడుకోవాలని మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు సూచించారు. ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ మహిళా పోలీస్‌తో కలిపి గ్రామ కమిటీలు వేసి గ్రామ సభలు నిర్వహించి మాట్లాడారు.

ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ప్రధానం



మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ విక్రమ్

కొత్తపట్నం: భారత దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నుముకలాంటిదని ప్రభుత్వం గుర్తించి బ్యాంకుల ద్వారా వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా రుణ సదుపాయం కల్పిస్తోందని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ విక్రమ్ అన్నారు. కొత్తపట్నం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ క్లస్టర్ క్యాంప్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు అన్ని పంటల సాగుకు లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క సంవత్సరంలోపు రెన్యువల్ చేస్తే వడ్డీ చాలా తక్కువ పడుతుందన్నారు. కెనరా బ్యాంక్ రైతులకు అన్ని విధాలుగా అనేక సేవలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్, ఫీల్డ్ ఆఫీసర్ జెస్లీ, ప్రశాంత్, అబ్దుల్లా, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలి



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న సీఐ నాగరాజు

ఒంగోలు మెట్రో: విద్యార్థులు జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు సూచించారు. ఒంగోలు గద్దలగుంటలో మూడు బొమ్మల వద్ద గల ఏసీ కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం నిర్వహించిన కనకారావును అభినందించారు. మారెళ్ల సుబ్బారావు, సత్తల శ్రీను, దాయనేని ధర్మ, కొల్లాబత్తిన రమేష్, కాకుమాను రాజేష్, లతానియల్, దారా అంకబాబు తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు



ఒంగోలులో అన్నదాత పోరులో పాల్గొన్న చీమకుర్తి మండల నాయకులు, కార్యకర్తలు



ఒంగోలులో అన్నదాత పోరుకు తరలివెళ్లిన సంతనూతలపాడు మండల నేతలు

రైతన్నకు అండగా వైఎస్సార్ సీపీ



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పార్టీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, తదితరులు



అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, తదితరులు



ర్యాలీగా వస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పార్టీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, తదితరులు

- ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా అన్నదాత పోరు కార్యక్రమంతో పెద్ద ఎత్తున నిరసన
- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల నుంచి భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు, రైతులు
- మద్దిపాడు నుంచి ఒంగోలుకు బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- అన్ని మండలాల నుంచి కదంతొక్కిన నాయకులు, కార్యకర్తలు

మద్దిపాడు:

కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై వైఎస్సార్ సీపీ పోరుబాట పట్టింది. రైతన్నలకు అండగా నిలిచేందుకు వరుసగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాల వద్ద అన్నదాత పోరు కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసింది. ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల నుంచి భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు. మద్దిపాడు మండలం నుంచి ఒంగోలు వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున స్వయంగా బైక్ నడుపుతూ పాల్గొన్నారు. అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కదంతొక్కారు. మద్దిపాడు మండలం నుంచి పార్టీ మండల ఉపాధ్యక్షుడు వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, నాయకులు మోరబోయిన సంజీవరావు, విల్సన్, తేళ్ల పుల్లారావు, పల్లపాటి అన్వేష్, గుడ్డపాతల రవి, నారా సుబ్బారెడ్డి, నారా విజయలక్ష్మి, గజేంద్ర, మంద చిన్నా, మందా ప్రసాద్, కంకణాల సురేష్, రవీంద్ర, గద్దె జాలయ్య, రావిపాటి వెంకట సుబ్బయ్య, వేమూరి సుబ్బారావు, బొమ్మల రామాంజనేయులు, దేవరపల్లి గంగిరెడ్డి, నాదెండ్ల మహేష్, మేరుగు పద్మ, సన్నపురెడ్డి రమణమ్మ, సంధ్య, జయమ్మ, జవ్వాజి లక్ష్మీనారాయణరెడ్డి, పైనం ప్రభాకర్, శ్రీరామమూర్తి, పిట్టల ఆంజనేయులు, దుద్దు వినోద్, చిన్న అప్పయ్య, మండవ బాల చంద్రమౌళి, అనిల్, కావూరి ఏసోబు, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలం నుంచి తరలిన వైఎస్సార్ సీపీ నాయకులు...

చీమకుర్తి/చీమకుర్తి రూరల్: ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమానికి చీమకుర్తి నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తరలివెళ్లారు. సంతనూతలపాడు నియోజకవర్గం తరపున వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు మేరుగు నాగ్ చందన్ పాల్గొన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, నాయకులు యన్న శేషురెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు నల్లూరి చంద్ర, మాజీ జెడ్పీటీసీ గంగిరెడి ఓబుల రెడ్డి, బొడ్డు కోటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు ఎస్.వెంగారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండి రోశయ్య, మండల స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సాదినేని వెంకటరావు, కుంచాల రాంబాబు, మండల ఆర్‌టీఐ అధ్యక్షుడు సంతోష్, సర్పంచ్‌లు మక్కెన రాజేంద్ర, కత్తి రమణారెడ్డి, పెరికల నాగేశ్వరరావు, పులి శ్రీను, కొల్లూరి శివన్నారాయణ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఏలూరి సుబ్బారావు, గంగిరేకుల వెంకటరావు, యర్రగుంట్ల మోహన్, నారాయణ, పమిడి ఆంజనేయులు, మన్నం ధర్మారావు, ప్రతాప్, ద్రోణాదుల శ్రీను, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు

సంతనూతలపాడు మండలం నుంచి...

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడు మండలం నుంచి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు అబ్బూరి శంకర్రావు, సంతనూతలపాడు మండల రైతు విభాగం అధ్యక్షుడు మాదాల వెంకట్రావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, రైతులు ఒంగోలు తరలివెళ్లారు. సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, సొసైటీ మాజీ అధ్యక్షుడు దుంపా యల్లమందారెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.సీతమ్మ, గుడిపాడు ఎంపీటీసీ టి.సుజాత, శేషిరెడ్డి, ఎండ్లూరు ఎంపీటీసీ కే వెంకటేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గొడుగు కాలేశా, నాయకులు దమ్మాల శ్రీనివాసరావు, పెరుగు కృష్ణ, మండవ వెంకటనారాయణ, మారెళ్ల రామారావు, గుంజి ఏడుకొండలు, బి.నాగేశ్వరరావు, పలువురు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలం నుంచి...

కొత్తపట్నం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ద్విచక్ర వాహనాలకు కట్టుకుని ర్యాలీగా ఒంగోలు తరలివెళ్లారు. ఈతముక్కల, మడనూరు, రాజుపాలెం, సంకువారిగుంట గ్రామాల నుంచి సూరారెడ్డిపాలెం మీదుగా, అల్లూరు, కొత్తపట్నం, గమళ్లపాలెం, కె.పల్లెపాలెం, పాదర్తి, రంగాయపాలెం గ్రామాల నుంచి అల్లూరు మీదుగా, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, మోటుమాల కలుపుకుని కొప్పోలు మీదుగా ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్ ఆళ్ల రవీంద్రరెడ్డి, జానిక రామిరెడ్డి, ద్వారం మురళీ, తంబి కాంతారావు, వెంకటేష్, తంబి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



మద్దిపాడు మండల నాయకులతో కలిసి బైకుపై ర్యాలీగా వస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున

పేద పిల్లలకు చదువు చెప్పే అవకాశం ఇవ్వండి



రణభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఒంగోలు టౌన్: ఉపాధ్యాయులను బోధనేతర పనులకు కేటాయిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద పిల్లలకు చదువు చెప్పే అవకాశం లేకుండా పోతోందని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర పనులు తగ్గించి పిల్లలకు చదువు చెప్పే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై రణభేరి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమ్మోజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ వర్క్ ఎక్కువైపోతోందని, గంటగంటకు జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మెసేజులు పెట్టి సత్వరమే పూర్తి చేసి పంపించాలని ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని విమర్శించారు.

ఉపాధ్యాయులకు రూ.30 వేల కోట్ల బకాయిలు...

ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాల్సి వుందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు తెలిపారు. ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల మీద రాష్ట్ర ప్రభుత్వం రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిషన్ వేయాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని, 2003 డీఎస్సీ అభ్యర్థులకు మెమో నంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాష్ట్ర శాఖ రణభేరి బైకు జాత ప్రారంభించిందని, ఈ నెల 18వ తేదీ జిల్లాలోని కనిగిరిలోకి ప్రవేశిస్తుందని, కనిగిరి గిద్దలూరు, బీవీపేట, కంభం, మార్కాపురం, పొదిలి, దర్శి, చీమకుర్తి మీదుగా ఒంగోలుకు చేరుకుంటుందని జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై తెలిపారు. రణభేరిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎస్.రవి ఉమామహేశ్వరి, ఎం.చిన్నస్వామి, ఎం.సంధ్యారాణి, న్లూరి వెంకటేశ్వరరావు, ఎం.బాలరాజు, ఆర్ నారాయణ, జోష్ణ దేవి, వై.వెంకటరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్లో అరుదైన ఆపరేషన్



ఆస్టర్ రమేష్ ఆస్పత్రిలో మాట్లాడుతున్న సీఓఓ డా.నితిన్ నల్లూరి

ఒంగోలు టౌన్: నగరంలోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో క్లిష్టమైన ఈసీఎంఓ ఆపరేషన్ చేసి ఒక యువకుడి ప్రాణాలను రక్షించినట్లు హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్ తెలిపారు. మంగళవారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిద్దలూరుకు చెందిన 27 ఏళ్ల యువకుడు తీవ్ర ఆయాసంతో బాధపడుతూ అపస్మారక స్థితిలో వుండగా గత నెలలో ఆస్పత్రికి తీసుకొచ్చారు. ప్రాథమిక పరీక్షల్లో సదరు యువకుడు అరుదైన పల్మనరి ఎంబాలిజంతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఇందులో ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకడుతుంది. దీంతోపాటు కిడ్నీల పనితీరు పూర్తిగా స్తంభించడంతో అత్యవసరంగా అధునాతమైన ఈసీఎంఓ విధానంలో శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఈ వైద్య విధానం భారత దేశంలోని స్మార్ట్ సిటీల్లో మాత్రమే అందుబాటులో వుందని, ప్రకాశం జిల్లాలో ఈ విధానంలో ఆపరేషన్ చేయడం ఇదే మొట్టమొదటిసారని తెలిపారు. ఆధునాతన వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యుల వలనే ఈ ఆపరేషన్ విజయవంతం అయిందన్నారు. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన మెడికల్ సూపరింటెండెంట్ వంశీ కృష్ణ, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు ఎం.వంశీకృష్ణ, గుండె జబ్బుల వైద్య నిపుణులు పీజే సందీప్, ఎస్.శ్రీధర్‌రెడ్డి, జహంగీర్ సుల్తాన్‌లను అభినందించారు.

రోగులకు మెరుగైన సేవలు అందించండి

మార్కాపురం టౌన్: వైద్య చికిత్స కోసం రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులను సబ్‌కలెక్టర్ త్రివినాగ్ ఆదేశించారు. మంగళవారం మార్కాపురం కోర్టు సెంటర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించిన అనంతరం రోగులతో మాట్లాడి సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

పచ్చిరొట్ట పైర్లు, సహజ ఎరువులు వాడుకోవాలి



రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి రమేష్

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): ప్రతి రైతు పచ్చిరొట్ట పైర్లు, జీవ ఎరువులు వాడుకోవాలని ఒంగోలు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకుడు రమేష్ సూచించారు. మంగళవారం ఎండ్లూరు, మైనంపాడు గ్రామాలలో రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వలన భూమి, నీరు కాలుష్యం అవుతుందని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పావని, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటరావు, సుబ్బారెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

హై ఓల్టేజీ సిస్టంపై విద్యార్థులకు అవగాహన



సెమినార్లో పాల్గొన్న సుబ్రహ్మణ్యంతో అధ్యాపకులు

ఒంగోలు టౌన్: స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఏపీ ట్రాన్స్‌కో విజయవాడ జోన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హై ఓల్టేజీ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌లో స్విచ్చింగ్, లైటింగ్ సర్జ్ నివారణ అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. హై ఓల్టేజీ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థల్లో స్విచ్చింగ్, మెరుపు సర్జ్‌ల కారణాలు, వాటి ప్రభావాలు, నివారణ పద్ధతులు, ప్రాక్టికల్ సొల్యూషన్స్ గురించి వివరించారు. ఇలాంటి అతిథి ఉపన్యాసాల వలన విద్యార్థులకు ఉపయుక్తమైన విజ్ఞానం వస్తుందని, విద్యార్థులకు అకడమిక్‌తో పాటు ఇండస్ట్రియల్ పరిజ్ఞానం వస్తుందని విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైవీ హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల డ్రైవర్లు, హెల్పర్ల యూనియన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీతో ఏఐటీయూసీ నాయకులు

ఒంగోలు టౌన్: సూరారెడ్డిపాలెం ఐఓసీ, బీపీసీ ట్యాంకర్ల డ్రైవర్లు, హెల్పర్ల యూనియన్ అధ్యక్షునిగా పీవీ సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సూరారెడ్డిపాలెం భారత్ పెట్రోలియం కంపెనీలో ఏఐటీయూసీకి అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేశారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.కోటేశ్వరరావు, కార్యదర్శిగా డి.అబ్రహం, సహాయ కార్యదర్శిగా జి.కొండలు, ఈ.హరిబాబు, కోశాధికారిగా కె.హరిబాబును ఎన్నుకున్నారు. మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా సీనియర్ నాయకులు ఎస్‌డీ సర్దార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులంతా ఐకమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు నూతన కమిటీని అభినందించారు.